Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 86 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 4 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయండి

**- 2026 జనవరి కల్లా ఎడమ కాలువ పనులు పూర్తి కావాలి - ఈ ఏడాది నవంబరు నుంచే ప్రధాన డ్యామ్ పనులు మొదలు పెట్టండి - పోలవరం ప్రాజెక్టుపై జల వనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి, (రాజధాని వార్తలు):** గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను, కాంట్రాక్టు సంస్థలను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర జలసంఘం, నిపుణుల కమిటీ నుంచి ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పనులపై అనుమతులు తీసుకుని పనుల్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు జారీ చేశారు. డయాఫ్రం వాల్ మొత్తం 63,656 క్యూబిక్ మీటర్లకు గానూ 37,302 క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. బట్రస్ డ్యామ్ పనులు వందశాతం పూర్తి అయినట్టు తెలిపారు. వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా 74 శాతం మేర పూర్తైనట్టు సీఎంకు తెలియచేశారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి కావాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ప్రధాన డ్యామ్ ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనుల్ని నవంబరు 1 నుంచే ప్రారంభించాలని.. 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే సొరంగాల నిర్మాణం, ఎడమ కాలువకు అనుసంధానం చేసేలా అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్, కేఎల్ బండ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఎడమ కాలువను 2026 జనవరి నాటికల్లా అనకాపల్లి వరకూ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు పరిహార, పునరావాసాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు



జారీ చేశారు.

**పోలవరం వద్ద పర్యాటక ఆకర్షణలు**

దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న పోలవరం వద్ద పర్యాటకులను ఆకర్షించేలా నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టు నుంచి భద్రాచలం, పాపికొండలు, దిగువన ధవళేశ్వరం వరకూ వివిధ ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కనెక్టివిటీ కింద ఐకానిక్ రోడ్డు నిర్మించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిని జాతీయ రహదారికి అనుసంధానించేలా చూడాలన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆర్టీజీఎస్‌కు అనుసంధానించాలని సూచించారు. వచ్చే వర్షాకాల సీజన్‌లోగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎస్ కే.విజయానంద్, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం... కీలక నిర్ణయాలు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రం లోని వివిధ వర్గాల సంక్షేమంతో పాటు రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు సుమారు 20 అజెండా అంశా లపై కేబినెట్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి మరింత ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక అండ**

రాష్ట్రంలోని ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అండగా నిలుస్తూ రూ. 15,000 ఆర్థిక సాయం అందించే పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గతంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందుల నుంచి డ్రైవర్లను ఆదుకునే లక్ష్యంతో ఈ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ పథకాన్ని శనివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించను న్నారు. "ప్రతి వర్గాన్ని ఆదుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సాయం వారి జీవనోపాధికి భరోసా ఇస్తుంది" అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది డ్రైవర్లు లబ్ధి పొందనున్నారు.

**అమరావతి నిర్మాణానికి కీలక అడుగులు**

రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు కేబినెట్ రెండు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. మొదటిది, అమరావతిలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ ఎస్‌పీవీ ద్వారా నిధుల సమీకరణ, పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో పాటు, ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాని మిగిలిన భూములను భూసేకరణ చట్టం ప్రకారం సేకరించేందుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**టెక్నాలజీ, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం**

రాష్ట్రంలో టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన 'ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్)' పాలసీ 2024-29కి సంబంధించిన అనుబంధ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ఇది ఐటీ, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రభు త్వం పేర్కొంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటకాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు 'కారవాన్ టూరిజం' పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**ప్రధాని పర్యటన, ఇతర నిర్ణయాలు**

ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో, ఏర్పాట్లపై కూడా కేబినెట్ భేటీలో చర్చించారు. కర్నూలులో జరగనున్న ఎన్‌డీఏ ర్యాలీ, జీఎస్టీ తగ్గింపుపై రాష్ట్రవ్యాప్తంగా 60 వేలకు పైగా అవగాహన సభలు నిర్వహించాలని మంత్రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వీటితో పాటు జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలన్నీ 'సూపర్ సిక్స్' హామీల అమలులో భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం సమీక్ష



**అమరావతి, (రాజధాని వార్తలు):** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించిన సీఎం. ప్రస్తుతం జిల్లాల్లో ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి. గొట్టా బ్యారేజ్ క్యాచ్ మెంట్లో 33 టీఎంసీలు, తోటపల్లి పరిధిలో 11 టీఎంసీలు మేర వర్షపాతం నమోదు అయ్యిందని తెలిపిన అధికారులు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని తెలిపిన శ్రీకాకుళం కలెక్టర్. ఒడిస్సాల్లోని ప్రాంతాల్లో పడిన భారీ వర్షాల కారణంగా వంశధారకు 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపిన అధికారులు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా నలుగురు మృతి చెందినట్లు తెలిపిన అధికారులు. విశాఖ నగరం కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఒకరు మృతి చెందినట్లు తెలిపిన అధికారులు. బాధిత కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులకు సీఎం ఆదేశం. ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షం లేదని...ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో నదుల్లో వరద ఉందని తెలిపిన అధికారులు. భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల చెట్లు కూలాయని....ఇప్పటికే 90 శాతం కూలిన చెట్లను తొలగించామని చెప్పిన అధికారులు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు 90 శాతం మేర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్టు వెల్లడించిన ఈపీడీసీఎల్ అధికారులు. ఇవాళ సాయంత్రంలోగా అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ పునరుద్ధరించాలని ఆదేశించిన సీఎం. విద్యుత్ సరఫరా పునరుద్దరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని ఆదేశించిన సీఎం.

## ఉత్తరాంధ్ర భారీ వర్షాలు - వరద పరిస్థితులపై హోం మంత్రి అనిత సమీక్ష

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. వరదల ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో NDRF, SDRF, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రజలు తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ద్వారా



సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు. విపత్తుల సంస్థ నుంచి హెచ్చరిక సందేశం వచ్చిన వెంటనే ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు.

## ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కార్యక్రమాలు : పీవీఎన్ మాధవ్

**రాజమండ్రి, (రాజధాని వార్తలు):** ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. భారతదేశం అనేక విదేశీ సవాళ్లని ఎదుర్కొంటున్నా.. మోదీ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని ఉద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ రంగంలో విదేశాలకు ఎగుమతులు పెరిగాయని గుర్తు చేశారు పీవీఎన్ మాధవ్. ఇవాళ (శుక్రవారం) రాజమండ్రి సుబ్రహ్మణ్యం మైదానంలో ఖాదీ సంతను పీవీఎన్ మాధవ్ సందర్శించారు. ఖాదీ వస్త్రాలు వినియోగిస్తామని పీవీఎన్ మాధవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జీఎస్టీ గురించి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జీఎస్టీ 2.0ని కాంగ్రెస్ రాష్ట్రాలు కూడా అంగీకరించిన విషయం రాహుల్ గాంధీకి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు పీవీఎన్ మాధవ్.

## కరూర్ తొక్కిసలాట.. సిట్ విచారణకు మద్రాసు హైకోర్టు ఆదేశం



**చెన్నై:** తమిళనాడులోని కరూర్‌లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు.

**కీలక ఆదేశాలివే..**

స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది.

**ఐజీ అస్రా గార్గ్ నేతృత్వంలో సిట్**


తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకు రానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

# జీఎస్టీ తగ్గింపును హర్షిస్తూ ట్రాక్టర్ ర్యాలీ చేసిన కూటమి నాయకులు



**సీతారాంపురం, (రాజధాని వార్తలు):** రైతులు వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ యంత్రాల పై జిఎస్టి ని 12 నుంచి 5 శాతానికి తగ్గించడాన్ని హర్షిస్తూ సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ (రాజా) ఆధ్వర్యంలో కూటమి నాయకులు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించి, ఎన్డీఏ ప్రభుత్వం విడుదల చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి తగ్గింపు వలన రైతు జీవన ప్రమాణాలు మెరుగుపడి ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. రైతుకు చేయూత గా ఇవ్వడానికి ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ పరికరాలపై జిఎస్టిని ఏడు శాతం తగ్గించిందన్నారు. వ్యవసాయం అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు, పనిముట్ల పై 5 పర్సెంట్ మాత్రమే జీఎస్టీ వర్తిస్తుందన్నారు. కొత్త జిఎస్టి విధానంతో బిందు సేద్యం రైతులకు పలు పంటలలో అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మండల వ్యవసాయ అధికారి పి. చెన్నారెడ్డి, మండల జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య (గాంధీ), మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, టిడిపి సీనియర్ నాయకులు దేవర వెంకటేశ్వర్లు, పిన్నిబోయిన రమణయ్య, తోట ఏడుకొండలు, జయరాములు, కొండమూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాన్స్‌కో ఎస్ఈ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సూపరిండెంటింగ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన కే రాఘవేంద్ర బుధవారం నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ఎస్ ఈ రాఘవేంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై కాసేపు చర్చించారు. వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు సహకరించాలని వేమిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి సునీల్ కుమార్ ఏ ఈ గుణశేఖర్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి ఊరట



**మనుబోలు, (రాజధాని వార్తలు):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి ఊరట కలిగిందని జిల్లా జీఎస్టీ అధికారి గోపాల్ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో మనుబోలు లో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. మాట్లాడుతూ ప్రజల జీవన నాణ్యత ప్రమాణాలు పెంచుటకు జీఎస్టీ 2.1 తీసుకుని వచ్చారన్నారు. ఇందులో 99.9 శాతం వస్తువుల ధరలు తగ్గిపోయాయన్నారు. పశుగణాభివృద్ధి శాఖ సంబంధించిన మందులు రైతులకు సంబంధించిన వ్యవ సాయ మందులు బాగా తగ్గించారన్నారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ నిత్య వసర వస్తువులు సామాన్య ప్రజలు వినియోగించవచ్చు వస్తువుల ధరలు తగ్గించి అందుబాటులోకి తీసుకొని వచ్చారన్నారు. తమకు వచ్చే రాబడిన తగ్గించుకుని ప్రజల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలను అందరూ కొనియాడాలన్నారు. కూటమి ప్రభుత్వానికి అందరూ రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు గాలి రామకృష్ణారెడ్డి పచ్చిపాల రామి రెడ్డి కలికి వేణుగోపాల్ రెడ్డిరాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రాయిపాటి కిరణ్ కుమార్ సాని వెంకటరమణయ్య దండు శేఖర్ రెడ్డి శివుడు రాజా గౌడ్ ఎంద్రపల్లి మహేంద్ర సుధీర్ రెడ్డి కిరణ్ చింతల వెంకటేశ్వర్లు శ్రీనివాసులు గౌడ్ సురేష్ కుమార్ ఎంపీడీవో జలజాక్షి ఏవో వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు



**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు మండల పరిధిలోని కోవూరు వైకాపా పార్టీ కార్యాలయం నందు మండల నాయకులు కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల నాయకులు అనుదీప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను దృష్టిలో ఉంచుకునేందుకు, వైకాపా కార్యకర్తలపై కేసులు, దౌర్జన్యాలు రేపటి రోజున గుర్తుంచుకునేటందుకుగాను ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో డిజిటల్ బుక్ ఆవిష్కరణ జరుగుతుందని, వైకాపా కార్యకర్తలకు గాని ప్రజలకు గాని ఎటువంటి సమస్య వచ్చినా 040-49171718 ఈ నెంబర్కు కాల్ చేసి మీ ఆధార్ కార్డు జమ చేయడం ద్వారా రేపటి మన ప్రభుత్వంలో ఎవరు ద్వారా సమస్యలు ఎదుర్కొన్నాము వారికి బుద్ధి చెప్పేందుకు వీలుగా ఉ ంటుందని, కార్యకర్తలపై జరుగుతున్న అరెస్టుల గురించి ఎవరు బెంగపడవద్దని, ఇప్పుడు రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుందని, రేపటి రోజున మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిజిటల్ బుక్ రాజ్యాంగం నడిపిద్దామని ఎవ్వరిని వదిలిపెట్టే సమస్య లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి శ్రీలత, అనుదీప్ రెడ్డి, నరసింహారెడ్డి, లీగల్ సెల్ న్యాయవాదుల కమిటీ సభ్యులు, సునీల్ బాబు, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, గొల్లపూడి విజయ్ కుమార్, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ రెడ్డి భయపడకు అన్ని విధాలా ఆదుకుంటాం

## - టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హామీ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో మంచానికే పరిమితమైన టిడిపి నేత మల్లికార్జున్ రెడ్డిని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు.. టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పరామర్శించారు. ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉం టామని భరోసా కల్పించారు.. మల్లికార్జున్ రెడ్డిని భయపడకు అన్ని విధాల అదుకుంటామని.. ధైర్యంగా ఉండాలని విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామకృష్ణ ,శ్రీకాంత్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి గూండాల దాడిలో గాయపడ్డ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మినగల్లు గ్రామంలో వైసిపి గూండాల దాడిలో గాయపడి నెల్లూరు నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పట్టా శ్రీకాంత్ అనే కార్యకర్తను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. బుధవారం నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధ్యత వ్యక్తిని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చెప్పారు. సంఘటన జరిగిన తీరును బాధిత కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడిని ఉపేక్షించేది లేదని, దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పోలీసులకు ఆదేశించారు. దోషులను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మండల డిటిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి మున్సిపల్ వైస్ ఛైర్మెన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బత్తల హరికృష్ణతో పాటు మినగల్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సామర్లకోటలో జంట మరణాల కలకలం





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలంలో జంట మరణాలు కలక లం కలిగింది. పనసపాడు గ్రామంలో ఒక యువతిని చంపి యువకుడు తాను ఆత్మహత్య చేసుకున్న అనుమానాలు చర్చనీయాంసంగా మారింది. పోలీసుల వివరాల ప్రకారం సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో బుధవారం యువతి దారుణ హత్యకు గురైంది. పనసపాడు గ్రామ శివారులో గొల్లప్రోలు మండలం దుర్గాడకు చెందిన గొల్లపల్లి దీప్తి (17) పనసపాడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి సమీపంలోని పంట కాలవ వద్ద దీప్తి మృతదేహం పడి ఉన్నట్టు సమాచారం రావడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దీప్తి కాకినాడలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతుంది. దసరా సెలవులు కావడంతో బంధువులు ఇంటికి పనసపాడు వచ్చింది. మంగళవారం రాత్రి బంధువులు కుంకుమ పూజకు పెళ్లి తిరిగి రాగా దీప్తి కనబడకపోవడంతో చుట్టుపక్కల వెదకి బంధు వులకు సమాచారం అందించారు. దానితో బుధ వారం ఉదయం అందిన సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతురాలు దీప్తిని గుర్తించారు. జాగిలాలతో దర్యాప్తు ప్రారంభించారు. అయితే గొల్లప్రోలు మండలం దుర్గాడకు చెందిన కొమ్ము అశోక్ (25) సామర్లకోట హుస్సేన్ పురం గ్రామంవద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడు చెన్నైలో ఉద్యోగం చేసుకుంటూ మంగళవా రం దుర్గాడకు వచ్చినట్టు తెలిసింది. యువతీ యువ కుల మధ్య ప్రేమ వ్యవహారం ఉన్నట్టు వారి ఇద్దరు ఫోన్లలో మాట్లాడుకున్నట్టు ఆధారాలున్నట్టు డిఎస్పి శ్రీహరి రాజు తెలిపారు. యువతిని చంపి యువకుడు ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు రెండు మృతదేహాల విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు సంభందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి







**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంటు పరిధిలోని పలు నియోజకవర్గాలలో ఎంపీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లిలో ఎంపీ నిధులు రూ.40 లక్షల రూపాయలు నిర్మిం చిన బిటి రహదారిని స్థానిక ఎమ్మెల్యే బండారు స్వచ్ఛంద రావు, రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం, బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణులతో కలిసి ప్రారంభిం చారు. అలాగే రూ.1.35 కోట్ల ఎంపీ లాండ్స్ నిధులతో సఖినేటిపల్లిలో కె ఎన్ ఎఫ్ రోడ్డు నుండి లాక్ పేట లూధరన్ హై స్కూల్ జయపేట మీదుగా సత్తిరేవు పుంత ఎస్సీ ప్రాంతం వరకు నూతనంగా నిర్మించిన బీటీ రహదారిని స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. అమలాపురం పట్టణంలోని బాపయ్య అగ్రహా రంలో ఎంపీ నిధులతో అభివృద్ధి చేసిన లూయిస్ అందుల పాఠశాలను మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనం దరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్‌తో కలిసి ఎంపీ హరీష్ బాలయోగి ప్రారంభించారు. అలాగే అమలాపురం బాలయోగి స్టేడియంలో ఎంపీ నిధులతో అభివృద్ధి చేసిన బ్యాట్మెంటన్ కోర్టును ప్రారం భించారు. కూటమి నేతలు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తుందని అన్నారు.

# ఉపాధ్యాయ నియామకాల ద్వారా సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు - సీఎంకి ధన్యవాదములు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎన్నికలకు ముందు యిచ్చిన హామీని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే నెరవేర్చి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు నియోజకవర్గంలో డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 66 మందిని టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు. కోవూరు ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా 15 వేల 941 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైతే కోవూరు నియోజకవర్గం నుంచి 66 మంది కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. కేవలం 150 రోజులలోనే డిఎస్సీ ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేలా చొరవ చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని అభినందించారు. 1994 నుంచి 2025 వరకు గత 31 సంవత్సరాల్లో 14 డీఎస్సీలను ప్రకటించడం ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాలకే, కూటమి ప్రభుత్వాలకు దక్కుతుందన్నారు. అయిదేళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయ లేదన్నారు. డిఎస్సీపై చిత్తశుద్ధితో ఉన్న మంత్రి లోకేష్ అధికారు లకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయ్యేలా చేశారన్నారు. కార్పొరేట్ విద్యా రంగంతో పోటీ పడేలా ప్రభుత్వ విద్యా రంగాన్ని తీర్చిదిద్దాలన్న ఏకైక లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. విద్యా వ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచు తూనే వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియ చేశారు.

# వ్యవసాయ యాంత్రికరణకు ప్రభుత్వ ప్రోత్సాహం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వ్యవసాయ యాంత్రికరణకు ప్రభుత్వం ప్రోత్సాహన్ని అందిస్తుందని, యంత్రాలపై కేంద్రం జిఎస్టీని భారీగా తగ్గించినందున ఈ సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ కాకి నాడ డివిజన్ సహాయ సంచాలకులు కె దుర్గాలక్ష్మి పిలుపు నిచ్చారు. సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో వ్యవసాయ యాంత్రీకరణ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు బుధవారం నిర్వహిం చారు. మండల వ్యవసాయ అధికారి వి మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏడీ దుర్గా లక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ యంత్రాలపై జిఎస్టీ ని 12 నుంచి 5 శాతానికి తగ్గించిందన్నారు. దానిని రైతులు వినియోగించు కుని వ్యవసాయ యాంత్రీకరణకు అలవాటు పడాలాన్నారు. ఇంకా వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కల్పి స్తూ ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ టి శ్రీవిద్య, గిరీష్, ఎఈవో శాంతి కమల, వివిఎ భవిత జోయ్, కమల, గ్రామ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

# నడకుదురులో 'సూపర్ జి.ఎస్.టి, సూపర్ సేవింగ్స్'పై అవగాహన కార్యక్రమం





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం నడకుదురు గ్రామ పంచాయతీ పరిధిలో 'సూపర్ జి.ఎస్.టి, సూపర్ సేవింగ్స్' పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కె.వారిజ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి సలాది వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్థానిక ప్రజలకు ఇంటి పన్నులను స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా చెల్లించే విధానం గురించి వివరాలు అందజేశారు. పౌరులకు సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా వచ్చే ప్రయోజనాలను, డిజిటల్ లావాదేవీల సౌలభ్యాన్ని ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు విశదీకరించారు.

తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వల్ల శుభ్రత పాటించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదం అవుతుందని ఆయన చెప్పారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం వేతన కార్మికులకు గృహ స్థాయిలో చెత్త వేరుచేయడం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలు కూడా చురు కుగా పాల్గొని పన్నులు ఆన్‌లైన్‌లో చెల్లించే విధానం, శుభ్రతా చర్యలపై ఆసక్తి ప్రదర్శించారు. ఈ కార్యక్ర మంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టండి

## - వరద పరిస్థితులపై జిల్లా కలెక్టర్ సమీక్ష
## - అధికారులను ఆదేశించిన కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. వరద ప్రభావం, పరిస్థితిపై జిల్లా కలెక్టర్ బుధవారం అధికారులతో సమీక్షించారు. కలెక్టర్, కొత్తపేట ఆర్.డి.ఓ,తో కలిసి అయినవిల్లి మండలం, అయినవిల్లి లంక గ్రామంలోని తొగరాపాయ వంతెన వద్ద ఉన్న వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించారు. గోదావరి వరద నీటి మట్టాలు పెరుగుతున్న దృష్ట్యా తక్షణం తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. తహశీల్దార్, ఎంపిడిఓ, ఎఇఇ (ఇరిగేషన్) అయినవిల్లి రెవెన్యూ, వైద్య, పోలీసు, మరియు పంచాయతీ సిబ్బందితో చర్చించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయం అందించాలని సూచించారు. వరద ముంపు నకు గురయ్యే ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన రెస్క్యూ మరియు సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఎన్నికల్లో లబ్ది కోసమే అసత్యాల ప్రచారం చేసిన పవన్ : జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** గత ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 30 వేల మందికి పైగా యువతులు మిస్ అయ్యారంటూ పవన్ కళ్యాణ్ అసత్యాలను ఎన్నికల అస్త్రంగా వినియోగించుకున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి మండిపడ్డారు. కాకినాడ రూరల్ 49 డివిజన్లో నాగమణి మీడియాతో మాట్లాడుతూ తాజాగా నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి. ఆర్.బి) విడుదల చేసిన 2023 వార్షిక నివేదికను పరిశీలిస్తే ఆనాడు పవన్ కళ్యాణ్ చేసినవన్ని నిరాధార ఆరోపణలే అంటూ కొట్టిపడేసారన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా పవన్ కళ్యాణ్ అని ప్రశ్నించారు. 2023లో ఆనాటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జాతీయ స్థాయిలో జరిగిన నేరాలతో పోలిస్తే రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గినట్టు ఎన్‌సిఆర్‌బి నివేదిక స్పష్టం చేస్తుందని వివరించారు. మిస్సింగ్ కేసుల విషయంలో పోలీస్ శాఖకు అందిన ఫిర్యా దులో 91.6 శాతం ఎఫ్ ఐ ఆర్, ఛార్జ్ షీట్లు దాఖలు చేసి దేశంలో ఏపిలో మూడవ స్థానంలో నిలబెట్టిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కిందని గుర్తు చేసారు నాగమణి. మిస్ అయిన యువతుల వ్యవహారంలో 86శాతం మందిని గుర్తించి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన విషయం ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ గ్రహించాలన్నారు. జాతీయ స్థాయిలో గుర్తించిన బాధితుల శాతం 54 మాత్రమే ఉందని తెలిపారు. లేని లిక్కర్ కేసులో రాజంపేట ఎంపి మిథున్ రెడ్డిని అరెస్టు చేసి కక్ష రాజకీయాలకు చంద్రబాబు సర్కార్ తెరలేపిందన్నారు. నిజాన్ని దాచిపెట్టడం ఎవరి వల్లా కాదని మిథున్ రెడ్డి బెయిల్ రుజువు చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు కాపాడి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తారని అధికారాన్ని కట్టబెడితే కక్ష రాజకీయాలకు పాల్పడటం చంద్రబాబు మానుకోవాలని హితువు పలికారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నీటి వాటాల విషయంలో చంద్రబాబు ఉదాసీన వైఖరితో కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన వ్యవహారమే తాజాగా మరోసారి కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ మరో ఐదు మీటర్ల మేర ఎత్తు పెంచుతుందని తెలిపారు. అప్పుడు.. ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఇలా జరగడం ప్రజలకు గమనించాలన్నారు. కేం ద్రంతో భాగస్వామిగా చంద్రబాబు ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే ప్రక్రియను అడ్డుకోకపోతే శ్రీశైలం, నాగార్జున సాగర్ ఆయకట్టులో ఉన్న పంట భూములు బీడువారుతాయని జమ్మలమడక నాగమణి తెలిపారు.

# జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట, (రాజధాని వార్తలు):** జగ్గంపేట పట్టణంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి తగ్గింపు పై ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించేలా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శరవణ హోమ్ నీడ్స్ షాప్‌కు వెళ్లి అక్కడున్న కస్టమర్లకు అవగాహన కల్పించారు. ముందుగా షాపుకు చేరుకున్న నవీన్‌కు షాప్ యజమానులు బోండా శ్రీను, రాజేష్ ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం వీరభద్ర కిరణా జనరల్ షాపులలో ఉన్న ప్రజలకు జిఎస్టి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు అందుబాటులో ధరలలో నిత్యావసర వస్తువుల అందుబాటులోకి వచ్చాయని ప్రజలకు వివరించారు. 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి 18 శాతం ఉన్న జిఎస్టి ఐదు శాతానికి తగ్గించి సామాన్యులకు అన్ని ధరలు అందుబాటులోకి వచ్చే విధంగా ఉన్నాయని జ్యోతుల నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్ర




మంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పీల మహేష్, రాయి సాయి సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, నండ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను, నలమాటి ఆనంద్, పలివెల ఏసు రాజు, సందక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 తో రైతులకు మేలు- ఏవో జోకా అమృత

**ప్రత్తిపాడు, (రాజధాని వార్తలు):** జీఎస్టీ నూతన విధానంతో స్లాబులు తగ్గించడంతో అన్ని వర్గాలతో పాటు రైతులకు వ్యవసాయ యంత్రాలు, కొన్ని రకాల పెస్టిసైడ్స్ ధరలు తగ్గడంతో మేలు జరుగుతుందని ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పెద్దాపురం జిఎస్టి సర్కిల్ ఆఫీసర్ అబ్బిరెడ్డి బాలసుబ్రమణ్యం తెలిపారు. ప్రత్తిపాడు వ్యవసాయ కార్యాలయం వద్ద సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎస్టి పెద్దాపురం సర్కిల్ అధికారి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి 12 శాతం నుండి 5 శాతానికి కేంద్ర ప్రభుత్వం తగ్గించడంతో రైతులకు వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లు, డ్రోన్లు , 12 రకాల బయోపెర్టిసైడ్స్ జీఎస్టీ స్లాబ్ తగ్గించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు అవగాహన సదస్సులు ఎగ్జిబిషన్స్, ర్యాలీలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతు జీవన ప్రమాణాలు మెరుగు, ఆదాయం రెట్టింపు ఈ జిఎస్టి తగ్గింపు వల్ల జరుగుతాయి వ్యవసాయ అధికారి అమృత తెలిపారు. ఈ





కార్యక్రమంలో జిఎస్టి అధికారి పి.ఉమామహేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి కె. దివ్య శ్రీ, వ్యవసాయ విస్తరణ అధికారులు అర్జున్ బలరాం,గ్రామ వ్యవసాయకులు రఘు, అపర్ణ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## విహార భూమిలో వలసల రగడ

బిహార్ అంటే విహార భూమి. బుద్ధుడు విహరించిన నేల. రోజూ కిలోమీటర్ల కొద్దీ నడుస్తూ కుల, మతాలకు అతీతంగా మనిషికి గుర్తింపు ఇవ్వాలని బుద్ధుడు అవిశ్రాంతంగా బోధించిన జ్ఞానభూమి. మోక్షమైనా, నిర్వాణమైనా వ్యక్తి కృషి ద్వారానే లభిస్తుంది తప్ప గుడ్డి ఆరాధనతోనూ, యజ్ఞయాగాదులతోనూ రాదని బుద్ధుడు చెప్పింది బిహార్‌లోనే. మానవ విహారానికి ఎటువంటి ఆటంకాలు ఉండకూడదని రెండున్నర వేల ఏళ్ల క్రితం బుద్ధుడు చెప్పిన చోటే ఇప్పుడు వలసలు, విహారాలపై రాజకీయాలు చెలరేగుతున్నాయి. రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే బిహార్‌లో వలసల సక్రమాలు.. అక్రమాల చుట్టూనే ప్రచారం కేంద్రీకృతం అవుతోంది. సాక్షాత్తూ ప్రధానమంత్రి, హోంమంత్రి ఈ తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గతంలో బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బంగ్లాదేశ్ అక్రమ వలసలను ప్రధాన సమస్యగా చేసుకుని ప్రచారం హోరెత్తింది. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. వలసలు సక్రమం అయినవైనా, అక్రమం అయినవైనా బిహార్ వాటికి ప్రధాన గమ్యస్థానం కాదు. బిహార్ లోపలికి వచ్చే వారి కంటే పొట్ట చేతపట్టుకుని బయటకి వెళ్లే వారే ఎక్కువ. 1830 నుంచి ఇప్పటివరకూ అదే కొనసాగుతోంది. నితీశ్‌కుమార్ 2005లో బిహార్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి అభివృద్ధిపరంగా అద్భుతం జరుగుతోందంటూ ప్రచారం సాగుతున్నప్పటికీ వలసలు పోయే ప్రజల శాతంలో ఆ రాష్ట్రమే అగ్రస్థానంలో ఉంది. ఎక్కడైనా ఉపాధి అవకాశాలు, మంచి జీతాలు ఉన్నచోటకే ప్రజలు వలసలు కడతారు. అవి అంతంత మాత్రం ఉన్నచోటుకు వెళ్లటం సాధ్యంకాదు. బంగ్లా అక్రమ వలసదారులు బిహార్‌ను ముంచెత్తుతున్నారని చెప్పటానికి అంకెలు, ఆధారాల కంటే.. ఒక వర్గం ప్రజల వల్లే సమస్యలన్నీ వస్తున్నాయని చెప్పటంలో రాజకీయ కోణమే కనిపిస్తోంది. ఆ వర్గాన్ని సంతృప్తి పరచే ధోరణితో రాజకీయాలు భ్రష్టుపట్టిపోతున్నాయని ఆరోపించటమూ కష్టం కాదు. కానీ అందుకు హేతుబద్ధమైన సమాచారాన్ని ఇవ్వటమే కష్టం! వలసల గురించి ప్రధానంగా మనకు లభ్యమయ్యే సమాచారం పదేళ్లకొకసారి జరిగే జనాభా లెక్కల వల్లే వస్తుంది. వీటికి తోడు జాతీయ నమూనా సర్వే సంస్థ (నేషనల్ శాంపుల్ సర్వే ఆర్గనైజేషన్ - ఎన్ఎస్ఎస్ఓ) అందించే గణాంకాల వల్ల కూడా వలసల సమాచారం దొరుకుతుంది. ఈ రెండు మూలాల నుంచి వచ్చే సమాచారంలో చాలా పరిమితులు ఉన్నాయని బిహార్ వలసలపై పరిశోధించిన అమ్రితాదత్తా (హైదరాబాద్-ఐఐటీ) ఆధారాలతో వివరించారు. 2001 జనాభా లెక్కల ప్రకారం 79 లక్షల మంది పనుల కోసం బిహార్ నుంచి వెలుపలకు వెళ్లారు. 2011 నాటికి ఆ సంఖ్య కొంత తగ్గి 74.5 లక్షలకు చేరుకుంది. ఇలా తగ్గటానికి 2008లో ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఆర్థిక సంక్షోభమే ప్రధాన కారణం. అసంఘటిత రంగంపై దీని ప్రభావం అధికంగా పడింది. కార్మికుల్లో అసంఘటిత రంగంలో ఉన్న వారే (85-90%) ఎక్కువ. బిహార్ వలస కార్మికులు అధికంగా ఉపాధి పొందేది ఈ రంగంలోనే. ఆనాటి ఆర్థిక సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే మన జీడీపీని పరిశీలిస్తే సరిపోతుంది. 2007%-%08లో మన జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) 9.3 శాతం ఉంటే ఆర్థిక సంక్షోభం వల్ల అది 6.7 శాతానికి పడిపోయింది. రెండున్నర శాతం జీడీపీ తగ్గిపోవటం మామూలు విషయం కాదు. ఒడిదుడుకులు ఎన్ని ఉన్నా బిహార్‌కు వలసలు కీలకంగా మారిపోయాయి. గ్రామీణ బిహార్‌లో ప్రతి అయిదుగురిలో ఒకరు వలస కార్మికుడిగా పనిచేసే వారే కనపడతారు. కొన్ని గ్రామాల్లో చేసిన సర్వేల్లో వలస కార్మికులు ఉన్న కుటుంబాలు 64.9 శాతం ఉన్నట్లు లెక్కలు తేలాయి. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రజలు వస్తున్నారు. దీన్ని కాదనలేం. సుదీర్ఘ సరిహద్దు ఉండటంతో పాటు వందల ఏళ్ల పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధ, బాంధవ్యాలు వలసలను ప్రభావితం చేస్తున్నాయి. అక్రమంగా వలసలు వచ్చిన వాళ్లు ఎంతమంది అనటానికి ప్రభుత్వం దగ్గర లెక్కలు పక్కాగా లేవు. బిహార్‌కు సంబంధించి అదింకా నిజం. బిహార్‌లోని ఉద్యోగాలు, వనరులను బంగ్లా ముస్లింలు కొల్లగొడుతున్నారనటానికి అక్కడి ఆర్థిక పరిస్థితులు సహకరించవు. స్వంత ప్రజలు ఎక్కువగా వలసలు పోయే పరిస్థితులు ఉన్నచోట అది సాధ్యమయ్యే పనికాదు. రాజకీయ ప్రచారానికి వాస్తవాలతో పని ఉండదు కాబట్టి ఏదైనా చెల్లిపోతుంది. దీనికి ఏ పార్టీ మినహాయింపు కాదు. ఓట్ల చోరీవల్లే అధికారాన్ని అందుకోలేక పోయామని రాహుల్‌గాంధీ చేస్తున్న ప్రచారం కూడా ఒకరకంగా అలాంటిదే. ప్రచారాలకూ వాస్తవాలకూ ఎంతో దూరం ఉంటుందనటానికి అస్సాంలో పౌరుల జాతీయ పట్టిక (నేషనల్ రిజిష్టర్ ఆఫ్ సిటిజెన్స్ - ఎన్ఆర్‌సీ) వ్యవహారాన్ని చూస్తే అర్థం అవుతుంది. 1971 ముందు నుంచీ అస్సాంలో నివసిస్తున్నట్లుగా సాక్ష్యాధారాలు సమర్పించిన వారినే ఎన్ఆర్‌సీలో చేరుస్తామని ప్రకటించి ఆ మేరకు కసరత్తును అక్కడ పూర్తిచేశారు. 19.06 లక్షల మంది సాక్ష్యాధారాలను సమర్పించలేక పోయారు. అంటే అస్సాం జనాభాలోని 3.3 కోట్లమందిలో 6 శాతం మంది దగ్గర అవసరమైన పత్రాల్లేవు. అట్లా లేని వారందరూ ముస్లింలే అయివుంటే అక్రమ వలసదారులందరూ ఆ వర్గం వారేనని చెప్పటానికి ఆస్కారం ఉండేది. పత్రాలను సమర్పించలేని వారి సమాచారాన్ని మతాల వారీగా ప్రకటిస్తే అసలు విషయం బయటపడేది. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. వివిధ అనధికార అంచనాల ప్రకారం 12 లక్షల మంది హిందువులు (63%) సాక్ష్యాధారాలను సమర్పించలేక పోయారు. ఈ 12 లక్షల మందికీ పౌరసత్వాన్ని కల్పించటానికే పౌరసత్వ చట్టానికి 2019 డిసెంబర్‌లో సవరణను తీసుకువచ్చారు. ఇది తీవ్ర వివాదానికి కారణమైంది. మతాన్ని బట్టి పౌరసత్వాన్ని కల్పించటం రాజ్యాంగానికి విరుద్ధమైందని పేర్కొంటూ పెద్ద ఆందోళనలూ తలెత్తాయి.

# వయోవృద్ధుల కోసం ట్రిబ్యునల్స్ ఏర్పాటు




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ప్రపంచ వయోవృద్ధులు దినోత్సం సందర్భంగా పెద్దా పురం ఆర్డిఓ కార్యాలయములో పెద్దాపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కె శ్రీరమణి అధ్వర్యంలో బుధ వారం అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో పెద్దాపురం, కాకినాడ వయో వృద్దులు సంఘ అధ్యక్షులు బి సూర్యనారాయణ మూర్తి వృద్దులు, తల్లిదండ్రులు, ప్రతిభవంతులు శాఖ సహాయ సంచాలకులు ఎవై శ్రీనివాసు, పెద్దా పురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ వయోవృద్దుల హక్కులు, రక్షణ, పోషణ గురించి జిల్లా స్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్, రెవె న్యూ డివిజను స్థాయిలో ట్రిబ్యునల్ పనిచేస్తున్నాయ న్నారు. వృద్దులు తమ సమస్యలు, వారి బంధువులు, కొడుకులు, కోడళ్ళు వల్ల వచ్చే సమస్యలను నిర్భ యంగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. నేటి కోడ ళ్ళు అందరూ తమ తల్లిదండ్రులు మాదిరిగా తమ అత్తమామలను చూసుకోవాలని అద్యక్షులు సూర్య నారాయణ మూర్తి కోరారు. అలాగే ఆర్డిఓ శ్రీ రమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పెద్దలను గౌరవించి, మానవతా సంబందాలు పెంపొందించుకోవాలని, వృద్దులకు చేదోడు వాదోడుగా ఉండాలని, లేనిచో ఈ ట్రిబ్యునల్ సమక్షంలో వృద్దులకు రక్షణ, పోషణ నిమిత్తం కన్సిలేషన్ అధికారితో కలసి పరిష్కరిస్తున్నామన్నారు. అలాగే పెద్దాపురం పట్టణంలో ఎమ్మెల్యే చినరాజప్ప చొరవతో వృద్దాశ్రమం నెలకొలుపుచున్నామని సూరిబాబురాజు తెలిపారు. ఈ కార్యక్రమములో కాకినాడ సంఘం తరపున ఆర్ఎస్ సుధాకర్, ఎం భాస్కరరావు, టి శివాజీ, జక్క వి ప్రసాద్, రఘు, వేదుల శ్యామల, కె సుధాకర్, టి సత్యనారాయణ, వివి చౌదరి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్తమ అత్త కోడళ్ళుకు, సంఘ సభ్యులకు, పెద్దలకు సన్మాన కార్యక్రమాలు చేపట్టారు.

# కరప మండలంలో ఫైర్ క్రాకర్స్ షాపులపై పోలీసులు తనిఖీలు







**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ కరప పోలీస్ స్టేషన్ పరిధిలోని దీపావళి ఫైర్ క్రాకర్స్ యారీ షాపులపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్, అసిస్టెంట్ ఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.ఎస్. చైతన్య కృష్ణ పర్యవేక్షణలో ఎస్ఐ తోట సునీత, ఎమ్మార్వో తుమ్మల దుర్గాప్రసాద్ పాల్గొని మూడు క్రాకర్స్ తయారీ, విక్రయ దుకాణాలను పరిశీలించారు. తనిఖీ సమయంలో వ్యాపారులకు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. లైసెన్స్ లేకుండా ముందు గుండు సామాగ్రి తయారు చేయకూడదని, నిల్వ చేసుకోవద్దని తెలిపారు. షాపుల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఇసుక బకెట్‌లు, ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రమాద సమయంలో బయటకు వెళ్లే మార్గం ఖాళీగా ఉంచడం, కార్మికులు గ్లోవ్స్, మాస్కులు, సేఫ్టీ గాగుల్స్ తప్పక ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా తయారు చేయడం, నిల్వ చేయడం నేరమని, ఇటువంటి చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తాయని పోలీసులు హెచ్చరించారు. వ్యాపారులు చట్ట విరుద్ధంగా ముందు సామాగ్రి నిల్వ చేయడం, విక్రయించడం వంటి పనులకు పాల్పడరాదని స్పష్టం చేశారు.

# "సూపర్ జి ఎస్ టి – సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమం

### - రైతులకు కొత్త జి ఎస్ టి సంస్కరణలపై వివరించిన ఏడిఏ బాబురావు







**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, కరప మండలం స్థానిక రైతు సేవా కేంద్రంలో "సూపర్ జి ఎస్ టి – సూపర్ సేవింగ్స్" పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధ వారం వ్యవసాయ అధికారిణి ఇమిడిశెట్టి సత్య ఆధ్వర్యంలో అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఏ.డి.ఏ) కె. బాబురావు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జి ఎస్ టి 2.0 సంస్కరణల నేపథ్యంలో వ్యవసాయ పరికరాలపై విధించే సర్వీసెస్ ట్యాక్స్‌ను కేవలం 5 శాతానికి తగ్గించినట్లు పేర్కొన్నారు. జి ఎస్ టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్లు, కలపులు, విత్తన యంత్రాలు, తవ్వే పరికరాలపై ఇప్పటివరకు 18 శాతం, 15 శాతం ఉన్న సర్వీసెస్ ట్యాక్స్ ఇప్పుడు కేవలం 5 శాతానికి తగ్గించబడింది. ఇది రైతులకు ఆర్థికంగా గొప్ప ఊరట కలిగిస్తుంది అని తెలిపారు. రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించడంతోపాటు వివరణాత్మక సమాచారం అందించబడినట్టు తెలిపారు. వ్యవసాయ అధికారిణి సత్యా మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రయోజనాలు రైతులకు నేరుగా అందేలా చేయడమే లక్ష్యమని, ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం రైతులతో కలిసి వ్యవసాయ యంత్రాలను ప్రదర్శిస్తూ ర్యాలీ కూడా నిర్వహించారు. రైతులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమానికి విశేష స్పందన తెలిపారు. ఈ సమావేశంలో సహకార సంఘం చైర్పర్సన్ ఎస్ శంకర్, కూటమి నాయకులు బండారు మురళి, బోగిరెడ్డి గంగాధర్, పలు గ్రామాల నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, కరప గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# మేరా యువభారత్ జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యుడిగా బూరె నరేంద్ర చక్రవర్తి



**శ్రీకాకుళం, (రాజధాని వార్తలు):** భారతీయ జనతా యువమోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తికి కేంద్ర యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ గౌరవ ప్రదమైన అవకాశం కల్పించింది. మేరా యువభారత్ జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ మై భారత్ ఉత్తర్వులు జారీ చేశారు. నరేంద్ర చక్రవర్తి విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పట్ల చురుకుగా వ్యవహరించారు. ఆయన లిఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో డా.అంబేద్కర్ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా, జిల్లా కో-కన్వీనర్‌గా, జిల్లా కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, వర్కింగ్ కమిటీ సభ్యుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు. అనంతరం బీజేపీలో చేరి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడిగా విశేషంగా పనిచేస్తూ పార్టీ విస్తరణకు కృషి చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించిందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉండే ఈ కమిటీలో భాగమవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ "ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తూ, దేశభక్తి, క్రీడా స్ఫూర్తి, యువజన సేవను గ్రామ గ్రామానికీ చేర్చడమే నా లక్ష్యం. మై భారత్ అధికారులు, వాలంటీర్లతో, జిల్లా కలెక్టర్ గారితో సమన్వయం చేసుకుంటూ ఈ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తాను" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, సంఘటనా మంత్రి మధుకర్, రాష్ట్ర అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, అలాగే పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర-జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### - రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

**ఒంగోలు, (రాజధాని వార్తలు):** ఒంగోలు 'స్వచ్ఛతాహి సేవా – 2025' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఒంగోలు పాత జడ్పీ సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సఫాయి మిత్ర సురక్ష సివిర్ – ప్రత్యేక మెగా వైద్య శిబిరము'ను జిల్లా కలెక్టర్ .పి. రాజాబాబు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెడుతున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ క్రమంలో ముందుగా ప్రకాశం జిల్లాలో ప్రతినెలా నాలుగో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులను ఆయా పంచాయతీల కార్యదర్శులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రస్తుతం మునిసిపాలిటీలలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులతో సమానంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కూడా ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పి.పి.ఈ. కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలని పారిశుద్ధ్య కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఆత్మస్థైర్యంతో, ఆత్మ గౌరవంతో జీవించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోగాల బారిన పడకుండా పరిసరాలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులే ప్రజలకు దేవుళ్ళు అని ఆయన వ్యాఖ్యానించారు. సేవల నిమిత్తం ఆసుపత్రికైనా, ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా వెళ్లి గుర్తింపు కార్డు చూపిస్తే విఐపి లకు ఇచ్చే గౌరవాన్ని పారిశుధ్య కార్మికులకు కూడా ఇచ్చేలా ఆదేశాలు జారీ చేస్తానని కలెక్టర్ ప్రకటించారు. పారిశుధ్య నిర్వహణలో ప్రకాశం జిల్లా నంబర్ వన్ స్థానంలో ఉండేలా కార్మికులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా ప్రభుత్వం చూస్తున్నట్లు చెప్పారు. కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం సమకూర్చిన పి.పి. ఈ. కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. డిపిఓ .ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రిమ్స్, కిమ్స్, శ్రీరామ్, ఆస్టర్ రమేష్, ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వైద్యులతో ఈ శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు పరీక్షలు చేయిస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా క్లాప్ మిత్రలు 1820 మంది, పారిశుధ్య కార్మికులు 1215 మంది ఉన్నట్లు తెలిపారు. వీరందరికీ కొబ్బరి నూనె, సబ్బులు, మాస్కులు, యూనిఫారాలు, యాప్రాన్లు, చెప్పులు, హ్యాండ్ గ్లోవ్స్ ఇస్తున్నట్లు వివరించారు. వీరికి ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఈమె కదా అసలైన గ్లోబల్ స్టార్.. ప్రియాంక చేసిన పనికి ప్రశంసలు!



ఊరికే గ్లోబల్ స్టార్స్ అయిపోరు.. సినిమాలలో నటించడమే కాదు తమ వ్యక్తిత్వంతో కూడా అందరి దృష్టిని ఆకట్టుకున్న వారికే ఇలాంటి అరుదైన గౌరవాలు లభిస్తాయని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే గ్లోబల్ స్టార్ గా పేరు సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా తాజాగా చేసిన పనితో అందరి దృష్టిని ఆకట్టుకుంది. అంతేకాదు ఆమె గొప్పతనానికి, వ్యక్తిత్వానికి పలువురు ఫిదా అవుతున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. ప్రముఖ గ్లోబల్ స్టార్‌గా పేరు సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా ఒకప్పుడు బాలీవుడ్‌లో సినిమాలు చేసేవారు. కానీ కొన్ని కారణాలవల్ల హాలీవుడ్‌కి వెళ్ళిపోయిన ఈమె.. అక్కడే సినిమాలు చేస్తూ అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటున్న నటీమణిగా చలామణి అవుతోంది. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వస్తున్న ఎస్ఎస్ఎంబి 29 సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది ప్రియాంక చోప్రా.. అందులో భాగంగానే ఈ సినిమా షూటింగ్ నిమిత్తం అప్పుడప్పుడు ఇండియాలో కూడా మెరుస్తున్న ఈమె.. తాజాగా ఒక ఈవెంట్‌లో పాల్గొని అందరి దృష్టిని ఆకట్టుకుంది. విషయంలోకి వెళ్తే..తాజాగా ముంబైలో జరిగిన బ్వ గారి కార్యక్రమంలో ప్రియాంక చోప్రా సందడి చేసింది. అందులో భాగంగానే ఈ కార్యక్రమానికి పలువురు సెలబ్రిటీలు కూడా హాజరయ్యారు. అక్కడికి 'యానిమల్' బ్యూటీ త్రిప్తి డిమ్రి కూడా హాజరయ్యింది. అయితే ఇక్కడ త్రిప్తి మొదట సోలోగా ఫోటోలకు ఫోజులు ఇవ్వగా.. అక్కడికి చేరుకున్న ప్రియాంక ఆమెను ఆప్యాయంగా పలకరించి కౌగిలించుకుంది. అక్కడితో ఆగకుండా త్రిప్తితో కలిసి ఫోటోగ్రాఫర్ల కోసం కలిసి ఫోజులు కూడా ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో పలువురు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. ఇది చూసిన నెటిజన్స్ శత్రుత్వానికి పేరుగాంచిన సినీ పరిశ్రమలో కూడా మహిళలకు మద్దతు ఇచ్చే నిజమైన క్షణం ఇదే అంటూ అభివర్ణిస్తున్నారు. మరి కొంతమంది ప్రియాంక ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తున్నారు. అంతేకాదు త్రిప్తి పేరు కూడా మారుమ్రోగాలని ఆమె కెరియర్ మరింత ప్రకాశించాలని ప్రియాంక కోరుకుంటుంది. ఆ గుర్తింపు కోసమే ప్రియాంక తన వంతు ప్రయత్నం చేసింది అంటూ కూడా కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం. మరికొంతమంది ఈమె కదా అసలైన గ్లోబల్ స్టార్ అంటే అంటూ కూడా ప్రియాంక చోప్రాపై ప్రశంసలు కురిపిస్తూ ఉండడం గమనార్హం.

ఏది ఏమైనా ప్రియాంక చోప్రా గ్లోబల్ స్టార్ బ్యూటీ అయినప్పటికీ ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటున్న యంగ్ బ్యూటీకి ఇలాంటీ సహకారం అందించడం ఆమె వ్యక్తిత్వానికి నిదర్శనం అంటూ పలువురు కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే ప్రియాంక చోప్రా అదే రోజు తమన్నా భాటియాతో కూడా కలిసి ఫోటోలకు ఫోజులిచ్చింది. ఏది ఏమైనా ప్రియాంక చోప్రా ఒకవైపు సినిమాలు మరొకవైపు వెబ్ సిరీస్‌లు అంటూ ప్రేక్షకులను అలరిస్తూనే.. మరోవైపు ఇలా అందరితో కలగలిసిపోయి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది అని చెప్పవచ్చు.

# స్పిరిట్‌లో విలన్‌గా బాలీవుడ్ నటుడు.. ఇక రక్తచరిత్ర ఖాయమే!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఆయన ఫ్యాన్స్‌తో పాటూ సాధారణ సినీ ప్రియులు కూడా ఎక్కువగా ఎదురుచూస్తున్న సినిమా స్పిరిట్. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కబోయే స్పిరిట్‌లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నట్టు ఇప్పటికే డైరెక్టర్ వెల్లడించారు. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను కూడా 70% పూర్తి చేయించిన సందీప్ రెడ్డి వంగా, ప్రభాస్ ఎప్పుడెప్పుడు ఖాళీ అవుతారా? ఎప్పుడెప్పుడు స్పిరిట్ ను మొదలుపెడదామా అని వెయిట్ చేస్తున్నారు. వీలైనంత త్వరగా స్పిరిట్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లడానికి అటు ప్రభాస్, ఇటు సందీప్ ఇద్దరూ ఎంతో ఉత్సాహంగా ఉన్నట్టు తెలుస్తోంది. స్పిరిట్ సినిమాలో యానిమల్ ఫేమ్ త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా నటించనుండగా, ప్రభాస్‌తో విలన్‌గా పోటీ పడేదెవరని అందరిలోనూ ఎంతో క్యూరియాసిటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు స్పిరిట్‌లో నటించబోయే విలన్ గురించి ఓ అప్డేట్ ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. స్పిరిట్‌లో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్‌ను విలన్‌గా తీసుకోవాలని సందీప్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే సందీప్, వివేక్ ఒబెరాయ్‌కు కథ వినిపించి, గ్రీన్ సిగ్నల్ తెచ్చుకున్నారని సమాచారం. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన కంపెనీ మూవీతో నటుడిగా మారిన వివేక్ ఒబెరాయ్, తర్వాత తెలుగులో రక్తచరిత్రలో నటించి అందరినీ తన నటనతో మెప్పించారు. ఆ తర్వాత రామ్ చరణ్ వినయ విధేయ రామలో కూడా వివేక్ విలన్‌గా నటించారు. దీంతో ఈ వార్త విని వివేక్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు, ప్రభాస్ కటౌట్‌కు సరిగ్గా సెట్ అవుతుందని ఫ్యాన్స్ భావిస్తూ ఈ విషయంలో ఎంతో ఖుషీగా ఉన్నారు.


# శోభిత స్పెషల్ పోస్ట్.. అలా అనేసుకుందేంటి?



నటి, అక్కినేని కోడలు, హీరో నాగచైతన్య సతీమణి శోభితా ధూళిపాళ్ల గురించి అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఇండస్ట్రీలో తనదైన గుర్తింపు సంపాదించుకున్న అమ్మడు.. రీసెంట్‌గా అక్కినేని ఇంట కోడలిగా అడుగుపెట్టింది. అప్పటినుంచి పర్సనల్ లైఫ్ ఎంజాయ్ చేస్తున్న శోభిత.. సోషల్ మీడియాలో ఎప్పటిలానే యాక్టివ్‌గా ఉంది. తరచూ కొత్త కొత్త పోస్టులు పెట్టే శోభిత ధూళిపాళ్ల.. ఇప్పుడు క్రేజీ క్యాప్షన్‌తో అందరి దృష్టిని ఒక్కసారిగా ఆకర్షించిందనే చెప్పాలి. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పలు ఫొటోలు పోస్ట్ చేయగా, అందులో వ్యాయామం చేస్తున్న పిక్, నెయిల్స్ ఫోటో, రెస్టారెంట్‌లో స్టిల్ ఉన్నాయి. ఆమె తీసుకున్న సెల్ఫీలు కూడా పోస్ట్‌లో ఎక్కువ ఉండడం విశేషం. అయితే ఆ సెల్ఫీల కోసమే క్యాప్షన్ ఇచ్చిన అమ్మడు.. తాను సెల్ఫీ తీసుకునేటప్పుడు కెమెరాలో కాకుండా స్క్రీన్‌పై తను తాను చూసుకుంటానని చెప్పొకొచ్చింది. అంతే కాదు.. ఫన్నీగా ఇండియన్ అంకుల్‌ను పిలుచుకుంది. ప్రస్తుతం ఆమె పోస్ట్ వైరల్‌గా మారగా.. నెటిజన్లు స్పందిస్తున్నారు. ఫన్నీ క్యాప్షన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక శోభిత కెరీర్ విషయానికొస్తే.. రామన్ రాఘవ్ 2.0 సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఆమె.. హిందీ చిత్రాల్లో మొదట్లో నటించింది. ఆ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ హీరోగా చేసిన గూఢచారి సినిమాతో తెలుగు డెబ్యూ ఇచ్చి మంచి హిట్ కూడా అందుకుందని చెప్పాలి. మేజర్‌లో కీలక పాత్ర ఆమెకు దక్కింది.

కొన్ని రోజుల క్రితం మంకీ మ్యాన్ సినిమాతో హాలీవుడ్ లోకి అడుగు పెట్టిన బ్యూటీ.. ఆ తర్వాత ది నైట్ మేనేజర్ వంటి బ్లాక్ బస్టర్ వెబ్ సిరీసుల్లో నటించింది. కానీ కొంతకాలంగా సినిమాల్లో కనిపించడం లేదు. దీంతో నాగచైతన్యతో వివాహం తర్వాత యాక్టింగ్‌కు దూరమయ్యారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వచ్చాయి. కానీ రీసెంట్‌గా విలక్షణ దర్శకుడిగా పేరుగాంచిన తమిళ డైరెక్టర్ పా. రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. అందులో హీరోగా దినేష్ నటిస్తుండగా, మరో ప్రముఖ నటుడు ఆర్య ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తద్వారా పెళ్లి తర్వాత కూడా తన కెరీర్ ను కొనసాగించాలనే ఉద్దేశంలో ఉన్నారని స్పష్టంగా తెలుస్తోంది.

# రెండు పడవల ప్రయాణం విజయ్‌కు కలిసొచ్చేనా?



రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నారు. అవకాశాల పరంగా ఎలాంటి ఢోకా లేకపోయినా విజయ్‌కు సక్సెస్ మాత్రం దక్కడం లేదు. ఏ సినిమాకు ఆ సినిమా కోసం విపరీతంగా కష్టపడటం, ఆ మూవీపై ఆశలు పెట్టుకోవడం, తీరా రిలీజ్ తర్వాత అది విజయ్ కు నిరాశను మిగల్చడం.. గత కొన్ని సినిమాలుగా ఇదే జరుగుతూ వస్తుంది. విజయ్‌కు నిరాశను మిగిల్చిన కింగ్‌డమ్ రీసెంట్‌గా వచ్చిన కింగ్‌డమ్ సినిమా తన కెరీర్లోనే ది బెస్ట్‌గా నిలుస్తుందనుకుంటే ఆ సినిమా కూడా విజయ్ కు అసంతృప్తినే మిగిల్చింది. దీంతో చేసేదేమీ లేక తర్వాతి సినిమాలనైనా జాగ్రత్తగా చేయాలని మరింత ఫోకస్ పెడుతున్నారు. కాగా విజయ్ చేతిలో ఇప్పుడు రెండు సినిమాలున్నాయి. అందులో ఒకటి ట్యాక్సీవాలా డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో సినిమా. ఆల్రెడీ రాహుల్‌తో సినిమాను మొదలుపెట్టిన విజయ్, దాంతో పాటూ మరో సినిమాను కూడా మొదలుపెట్టాలని చూస్తున్నారట. కింగ్‌డమ్ కోసం చాలా సమయాన్ని వెచ్చించిన విజయ్, ఇకపై వేగంగా సినిమాలను పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఒకేసారి రెండు సినిమాలను సమాంతరంగా చేయాలని చూస్తున్నారట. అందులో భాగంగానే రవి కిరణ్ కోలాతో సినిమాను మొదలుపెట్టనున్నారు విజయ్.

ఫ్యాన్స్ డిమాండ్.. 'కొత్త' కాంతారకు మరిన్ని థియేటర్లు రాజా వారు రాణి గారు, అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాలతో డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. విజయ్ కెరీర్లో 15వ సినిమాగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్టుకు దిల్ రాజు నిర్మాణం వహించనుండగా, అక్టోబర్ రెండో వారంలో ఆ సినిమా లాంచ్ కానున్నట్టు తెలుస్తోంది. ఈ మూవీకి రౌడీ జనార్ధన అనే టైటిల్‌ను పరిశీలిస్తున్న విషయం తెలిసిందే. మరి ఈ రెండు సినిమాలైనా విజయ్‌కు కోరుకున్న సక్సెస్‌ను అందిస్తాయేమో చూడాలి.

# ఆదివాసులను బెదిరింపులకు గురి చేస్తున్న బొడ్డు చందర్రావు

**- బొడ్డు చందర్రావు అనే వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి - నాన్ ట్రైబల్ భూములు రక్షణ కొరకు ఉత్తర్వులు ఇస్తారు**

**- మరి ఏజెన్సీ చట్టాలు అమలు కొరకు ఆదేశాలు ఎందుకు చేయరు.? - సబ్ కలెక్టర్ వారిని ప్రశ్నించిన ఆదివాసి సంక్షేమ పరిషత్**






**ఎటపాక, (రాజధాని వార్తలు):** కుసుమనపల్లి గ్రామంలో ఆదివాసి ప్రజల తోటి సర్పంచ్ మోసం రాజులు నిర్వహించిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను హాజరై మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటపాక మండలం నందిగామ గ్రామానికి చెందిన బొడ్డు చందర్రావు అనే నాన్ ట్రైబల్ ఏజెన్సీ ప్రాంతాల్లో వేలాది ఎకరాల ఆదివాసి భూముల్లో ఆదివాసి చట్టాలను తుంగలోకి తొక్కి అమాయక ఆదివాసులు మోసం చేస్తూ తక్కువ రేట్లకే జామాయిల్ వ్యవసాయం చేస్తు న్నారని, పంట నరికిన తర్వాత ఆదివాసులకు ఇవ్వాల్సినటువంటి డబ్బులు ఇవ్వకుండా వాళ్ళని మోసం చేయడం జరుగుతుందని అన్నారు. ఆదివాసుల పక్షాన ఎవరైనా మాట్లాడితే వారి మీద పోలీస్ కేసులు పెడతామని బెదిరించడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. సర్పంచ్ అయినా మోసం రాజులుపై కూడా ఎటపాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి బెదిరింపులకు గురిచేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఎర్ర బోరు వినాయకపురం పట్టు చీర నల్లకుంట కన్నాపురం విస్సా పురం గర్భకుంట, కుసుమనపల్లి మొదలగు ఎన్నో గ్రామాల్లో బొడ్డు చందర్రావు అనే వ్యక్తి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా జమాల్ సాగు చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కేవలం ఈ ఒక్క వ్యక్తి మాత్రమే కాదని ఏజెన్సీ ప్రాంతాల్లో వేలాది ఎకరాలలో నాన్ ట్రైబల్స్ చాలామంది జమాల్ సాగు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆదివాసి భూముల్లో కానీ ప్రభుత్వ భూముల్లో ఎక్కడెక్కడ నాన్ ట్రైబల్స్ జామాయిల్ సాగు చేస్తున్నారో వాటిని ఆదివాసులే కొట్టుకొని ఆ లాభాన్ని పొందండి ఆయన ఈ సందర్భంగా ఆదివాసులకు పిలుపునిచ్చారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో గిరిజనయేతరులకు ఆదివాసి పట్టా భూముల్లో గాని ప్రభుత్వ భూముల్లో గాని ఏ రకమైన వ్యవసాయం చేసే హక్కు లేదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాక అమాయక ఆదివాసులు అవసరాలను ఆసరిగా చేసు కొని ముందుగా డబ్బులు ఇచ్చి వాటికి చక్రవడ్డీ భూచక్ర వడ్డీలు వసూలు చేస్తున్న నాన్ ట్రైబల్ పై ఏజెన్సీ వడ్డీ వ్యాపార నిరోధక చట్టం కింద మరియు ఎస్సీ ఎస్టీ చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**నా ట్రైబల్ భూములకు రక్షణ?**

పోలవరం పరిహారం పొందిన నాన్ ట్రైబల్ భూముల్లో ఎవరు అక్రమాలకు పాల్పడవద్దని చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ కం సబ్ కలెక్టర్ వారు జారీ చేసిన ఉత్తర్వులు ఆస్య స్పదంగా ఉందని ఏజెన్సీలోని ఆదివాసి ప్రజాప్రతినిధులు నాన్ ట్రైబల్ రక్షణ గురించే ఆవేదన చెందుతారు, ఏజెన్సీలో ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన ఐఏఎస్ అధికారులు కూడా చట్టానికి విరుద్ధంగా ఏజెన్సీలో చొరబడ్డ నాన్ ట్రైబల్ భూములు రక్షణ కోసమే ఆవేదన చెందుతారు అని ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. ఇక ఆదివాసి చట్టాల గురించి ఆదివాసి భూములు రక్షణ గురించి ఇంకెవరు మాట్లాడతారని ఆయన ప్రజాప్రతినిధులను అధికారులను ప్రశ్నించారు. 90 శాతం నాన్ ట్రైబల్స్ పోలవరం ప్యాకేజీ పొందిన భూములు అన్నీ కూడా ప్రభుత్వ ఆదివాసి భూములు అని వాటిని కబ్జా చేసి నాన్ ట్రైబల్ పేరుతోటి తప్పుడు పట్టాలు పొంది పరిహారం పొందారని ఆయన అన్నారు. ఏజెన్సీలో పని చేస్తూ ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలని ఉత్త ర్వులు ఇవ్వాల్సిన అధికారులు అది మరిచి నాన్ ట్రైబల్స్ ఆక్రమిం చుకున్న ఏజెన్సీభూములకు రక్షణ కల్పించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీలో నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలన్నీ కూడా 1/70 చట్టం ప్రకారం తొలగించాలని ఉన్న, మరోపక్క గౌరవ న్యాయస్థానాలు అక్రమ కట్టడాలను తొలగించాలని భూ ఆక్రమ ణలు నిషేధించాలని ఆదేశాలు ఇస్తున్న అటువంటి వాటిని అమలు చేయని అధికారులు నాన్ ట్రైబల్ కబ్జాలో ఉన్న భూములకు రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇదే చిత్తశుద్ధి ఆదివాసి చట్టాలు అమలు విషయంలో, ప్రభుత్వ ఆదివాసి భూములు నాన్ ట్రైబల్స్ కబ్జా చేయకుండా చర్యలు తీసుకునే చిత్తశుద్ధి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సర్పంచులు మోసం రాజులు, పండ కామేశ్వరరావు మరియు ఆదివాసీలు మోసం కన్నయ్య, కోర్స అన్నపూర్ణ, ఇర్ప సోమరాజు, నాగయ్య, రాజమ్మ, సున్నం నర్సింగరావు, సత్యమ్మ సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమకు వన్నె తెచ్చిన బాలయోగి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** కోనసీమ వాసి జిఎంసి బాలయోగి లోక్‌సభ స్పీకర్‌గా దేశ అత్యున్నత స్థానానికి ఎదిగి కోనసీమ ప్రాంతానికి వన్నె తీసుకొచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎంతో పాటు పడ్డారు. ఆయన అందించిన సేవలు మరువలేనివి. ఆయన చేసిన అభివృద్ధి ఆయన అందించిన సేవలుతో కోనసీమ వాసుల గుండెల్లో శిరస్థాయిగా నిలిచారు. సామాన్య కుటుంబంలో పుట్టిన జీఎంసీ బాలయోగి దేశ రాజకీయాలలో చెరగని ముద్ర వేశారు. తనకంటూ ఒక స్థాయిని గౌరవాన్ని పెంచుకోగలిగారు. తద్వారా ఈ ప్రాంత ప్రతిష్టను ఇనుమడింపజేశారు. కోనసీమ ప్రాంతంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన బాలయోగి చేసిన అభివృద్ధి పనులు పలకరి స్తాయి. ఆయన ఏకైక కుమారుడు హరీష్ మాధుర్ ఎంపీగా తండ్రి ఆశయాలను నెరవేర్చడానికి తండ్రి బాటలో పయనిస్తూ కోనసీమ వాసుల చిరకాల కోరిక రైల్వే లైన్ సాధనకు అవిశ్రాంత కృషి చేస్తున్నారు. ఢిల్లీ పీఠంపై అత్యున్నత పదవులలో బాలయోగి కొనసాగినప్పటికీ ఈ ప్రాంత వాసులకు ఎప్పుడు అందుబాటులోనే ఉండేవారు. అందరితో సన్నిహితంగా గడిపేవారు. పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలలో నాయకులను పెద్ద స్థాయి నుండి చిన్న స్థాయి వరకు పేరు పెట్టి మరీ పిలిచేవారు. అంతలా అందరికీ ఆయనతో మంచి అవినాభావ సంబంధాలు ఏర్ప డ్డాయి. అంతటి మహా మనిషి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని అమలాపురంలోని బాలయోగి ఘాటు వద్ద కొత్తపేట మండల టిడిపి నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్ రెడ్డి తాతాజీ గుబ్బల మూర్తి అడ్వకేట్ శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించారు.

# సీతం కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా స్థానిక సీతం కళాశాలలో జరుగుతున్న ఎన్‌సిసి సంయుక్త వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయనగరం రక్త బ్యాంక్ సహకారంతో డాక్టర్ జాహ్నవి మరియు క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ తపస్ మండల్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్‌సిసి కేడెట్లు, అధికారులు స్వచ్ఛందంగా 100 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. "రక్తదానం చేయండి – ప్రాణాలను రక్షించండి" అనే నినాదాన్ని ఆచరణలో పెట్టారు. సమాజంలో రక్తదానంపై అవగాహన పెంపొందించడం, ప్రాణాలను రక్షించడంలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తు చేయడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ గుంటముక్కల భద్రయ్య, సుబేదార్ ఆలేటి చంద్రరావు, ఎన్‌సిసి అధికారులు కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ ప్రశాంత్, లెఫ్టినెంట్ కృష్ణ కిషోర్, సిఎస్ఓ సత్యనారాయణతో పాటు యూనిట్ పి.ఐ. సిబ్బంది, ఎన్‌సిసి కేడెట్లు చురుకుగా పాల్గొన్నారు.

# విజయనగరం ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రులు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఈనెల 5, 6 తేదీల్లో జరగ నున్న విజయనగరం ఉత్సవాల గోడ పత్రికను జిల్లా ఇంచార్జి మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ఫ్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవిష్కరించారు. విజయనగర వైభవాన్ని చాటి చెప్పే విధంగా ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకట్రావు, కోళ్ల లలిత కుమారి, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సి.రాయవరం గ్రామంలో సూపర్ జియస్టీ, సూపర్ సేవింగ్స్



**ఏలేశ్వరం, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసా దిశగా జీఎస్టీ సంస్కరణలు చేపట్టిందని సి రాయవరం కూటమి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో గ్రామ నాయకులు పలివెల వెంకటేశ్వరరావు, పలివెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో సూపర్ జియస్టి, సూపర్ సేవింగ్స్ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టారు. ఈ జియస్టీ సంస్కణలు వల్ల రైతులకు, విద్యారంగానికి, చిరు వ్యాపారులకు, యువ సాంకేతిక నిపుణు లకు, పేద మధ్యతరగతి వర్గాలకు, పేద మధ్యతరగతి గృహిణు లకు మేలు జరగనుందని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. దానితో పాటు ఇటువంటి సంస్కరణల వల్ల రాష్ట్ర ప్రజలకు మరింత మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశాలను గంటలోనే అమలు చేసిన కలెక్టర్ : ఎస్.రామ్ సుందర్ రెడ్డి

**- ఐదు లక్షల చెక్కు అందజేత**



**దత్తిరాజేరు/ విజయనగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా వేదిక కార్యక్ర మంలో ప్రసంగం అనంతరం బంగారు కుటుంబం, మార్గదర్శి లతో నిర్వహించిన చర్చలో భాగంగా దత్తి రాజేరు మండలం దత్తి గ్రామానికి చెందిన పల్లెడ ధనుంజయ నాయుడు కుటుం బానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఆర్థిక సహాయం వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డిని ఆదేశించారు. సమావేశం ముగిసిన అనం తరం ముఖ్యమంత్రి ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు రూపంలో లబ్ధిదారునికి అక్కడికక్కడ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మార్గ దర్శి తలారి రవికుమార్ లబ్ధిదారులకి మార్గదర్శకం చేయాలని, చనిపోయిన వారి అన్నయ్య పిల్లలును చదివించాలని, లబ్ధిదా రునికి అవసరమైన వైద్య సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ పాణి తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో లైసెన్స్ తీసుకున్న దుకాణాలను పరిశీలించిన పోలీసులు



**రామచంద్రపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్ పి రాహుల్ మీనా, స్థానిక ఎస్ డి పి ఓ బి. రఘువీర్ ఆదేశాల మేరకు, సి ఐ ఎమ్ వెంకట నారాయణ తమ సిబ్బందితో కలిసి బుధవారం బాణాసంచా అమ్మకాలకు లైసెన్స్ తీసుకున్న దుకాణాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా, షాపుల్లో బాణాసంచా నిల్వ చేయు విధానం, భద్రతా చర్యలు, అమ్మకాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పరిశీలించి, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు సూచనలు చేశారు. అలాగే, పోలీసుల అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ చేయడం, విక్రయించటం చట్టవిరుద్ధమని ప్రజలకు హెచ్చరిక ఇచ్చారు. ఎవరికైనా ఇలాంటి అనధికారిక నిల్వ లేదా అమ్మకాల సమాచారం తెలిసిన పక్షంలో వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా సురక్షితంగా దీపావళి పండగను జరుపుకోవాలని పోలీసులు కోరారు.

# రూ.5.44 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**అమృతలూరు, (రాజధాని వార్తలు):** బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సోమవారం రూ. 5.44,177 ల చెక్కులను వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండల పరిధిలోని 13 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది, ఆ చికిత్సకు అయిన బిల్‌ని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సి.ఎం.ఆర్.ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదల అయిన చెక్కులను పంపిణీ చేశారు. అమృతలూరు మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన రామినేని వసుంధర దేవి కి రూ.41,084 లు, తాళ్లూరి రామారావుకి రూ.40,000లు, రెడ్డి జగనదమ్మకి రూ.26,168లు, గోవాడ గ్రామానికి చెందిన ఉప్పాల సువర్ణ కుమారికి రూ. 1,30,000 లు, కొసరాజు శ్రీలతకి రూ.40,100 లు, ప్యాపర్రు గ్రామానికి చెందిన,ఆలపాటి జయప్రదకి రూ.20,524 లు, తగరం సీతమ్మకి రూ.20,000 లు, మోపర్రు గ్రామానికి చెందిన,మోపర్తి రాంబాబు కి రూ.20,000 లు, యక్కాల రాజ్యంకి రూ.40,350 లు, పాంచాళవరం గ్రామానికి చెందిన మేకా శ్రీదేవికి రూ.48,365లు, ఇంటూరు గ్రామానికి చెందిన తన్నీరు పెదమస్తాన్‌కి రూ.43,926 లు, తడికమళ్ళ రమాదేవికి రూ.49,300లు, అమృతలూరు గ్రామానికి చెందిన మండే హర్ష వర్ధన్‌కి రూ.24,360 లు వెరసి రూ.5,44,177 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో మాజీమంత్రి, వేమూరు ఎమ్మెల్యే,నక్కా ఆనంద బాబు పంపిణీ చేశారు.

# మహిళల ఆరోగ్య భద్రతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి


## - మహిళల ఆరోగ్యంతోనే మెరుగైన సమాజం - స్వస్త్ నారి సశక్త్ అభియాన్ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు సత్యం

**రామచంద్రపురం, (రాజధాని వార్తలు):** మహిళల ఆరోగ్య భద్రత కోసం, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం సాధించవచ్చని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్వస్త్ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, అనంతరం జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించి, మహిళలకు వైద్య సేవలు అందించారన్నారు. మహిళల్లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన కల్పించారన్నారు. అలాగే మహిళలు, కిషోర్ బాలికలలో రక్తహీనతను గుర్తించి తగు చికిత్స, గర్భిణీ స్త్రీలకు, కిషోర్ బాలికలకు రక్త పరీక్షలు, పిల్లలలో సికిల్ సెల్ ఎనీమియా గుర్తించి వారికి చికిత్సలు అందించారన్నారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్




ప్రవీణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యుక్త వయసు బాలికలు మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకొని జీవించాలన్నారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించడం, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం, వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం, గర్భిణీ స్త్రీలకు ఎం సి పి కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, వైద్యులు కార్తీక్, చక్రధర్, కె. లక్ష్మి, ఆసుపత్రి కమిటీ మెంబర్ జల్లి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మేడిశెట్టి రవికుమార్, సలాది రమేష్, గరికపాటి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి వైద్యుల నిర్లక్ష్య ధోరణితో ప్రసవించిన మహిళ మృతి






**జగ్గయ్యపేట, (రాజధాని వార్తలు):** జగ్గయ్యపేట పట్టణంలోని చెరువు బజార్‌కు చెందిన గుంజి గాయత్రి అనే మహిళ (25) సంవత్సరాలు ప్రసవం కోసం కుటుంబ సభ్యులు స్మైల్ మల్టీ స్పెషాలిటీలో చేర్చగా హాస్పటల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రసవించిన మరుసటి రోజు మరణించిందని బంధువులు ఆరోపించారు. అనంతరం వారు ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. హాస్పిటల్ యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వల్లనే ప్రసవ మహిళ మృతి చెందినదని మహిళ యొక్క కుటుంబ సభ్యులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి హాస్పటల్ లలో జరిగే తతంగాలను. గ్రహించలేకపోతున్న అధికారులు డి ఎం హెచ్ ఓ ఎక్కడున్నారో అర్థం కాని పరిస్థితుల్లో జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలకు అర్థంకాక ఉన్నారని వాపోయారు. కొన్ని రోజుల క్రితం జరిగిన గర్భిణీ స్త్రీ యొక్క మరణానికి ప్రజలకు సమాధానం చెప్పలేక పోయిన డి ఎం హెచ్ ఓ ఇంకెన్ని ప్రైవేట్ హాస్పిటల్ల దారుణాలు చూసి ఎప్పటికి సమాధానం చెప్తారోనని...ఈ ఘటనలతో భయందోనలకు గురయ్యి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వారిని జగ్గయ్యపేట పట్టణంలో గల ప్రైవేట్ హాస్పిటల్స్ అన్నింటిపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా మాజీ ఎంపీపీ రత్నజ్యోతి అశోక్ జన్మదిన వేడుకలు

**గోకవరం, (రాజధాని వార్తలు):** గోకవరం మండలం మాజీ ఎంపీపీ ఈది రత్నజ్యోతి అశోక్ జన్మదిన వేడుకలు గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో ఘనంగా జరిగాయి. మండల స్థాయి నుండి నియోజవర్గ స్థాయి వరకు అందరికీ సుపరిచితుడైన ఈది రత్న జ్యోతి అశోక్ స్వతహాగా జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటూ వచ్చారు అభిమానులు స్నేహితులు కోరిక మేరకు గుమ్మలదొడ్డి గ్రామంలో జన్మదిన వేడుకలు బంధుమిత్రులు స్నేహితులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ వీర విధేయుడుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అనుచరుడిగా మండలంలో వివాదరహితుడిగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటూ మంచి వ్యక్తిత్వం ఉన్న నాయకుడిగా ఈది రత్న జ్యోతి అశోక్ పేరు గావించారు భార్య భర్తల ఇద్దరి పుట్టినరోజులు ఒకేరోజు కావడంతో ఆ అభిమానుల్లో ఆనందాలు వెల్లివిరిసాయి. మాజీ ఎంపీపీ రత్న జ్యోతి అశోక్ వీరాభిమాని బచ్చల గంగాధర్ మరియు మిత్ర బృందం మట్టాడి దుర్గాకుమార్, పెనుగుల నూకరాజు, గుంటి నూకరాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు మహిళా అభిమానులు సుజాత, విజేత తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మండలంలోని వివిధ గ్రామాల నుంచి శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసిన వారిలో దేవీపట్నం టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు తైలం గంగాధర్, తంటికొండ మాజీ సర్పంచ్ (అడ్వకేట్) కొవ్వాడ దిలీప్ కుమార్, వెదురుపాక మాజీ సర్పంచ్ బొట్టా రామకృష్ణ, కొత్తపల్లి గ్రామ దళిత నాయకుడు కొల్లం సంపత్ కుమార్, టిడిపి నాయకుడు వరసాల గుబ్బరాజు, మచ్చల ప్రసాద్, గుంటూరు బాబాయ్(హరి), తదితరులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

# ఏపీఎం వేదకుమారి ఆధ్వర్యంలో అక్షరాంధ్ర కార్యక్రమం



**కిర్లంపూడి, (రాజధాని వార్తలు):** ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలని జిల్లా వయోజన విద్య గణాంక అధికారి పోలిశెట్టి రాజేష్ పిలుపునిచ్చారు. వెలుగు ఏపీఎం శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలం జగపతినగరం సత్యాకాలనీలో ఉన్న అక్షరాంధ్ర కేంద్రాన్ని ఇంచార్జి ఎంపీడీఓ ఎన్ సత్యప్రసాద్, ఎంఈఓ టి జోసెఫ్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చదవడం,రాయడం తెలిసి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించడం వల్ల సమాజం పట్ల అవగాహన కలిగి ఉండడమే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అక్షరాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని వయోజనులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సీసీ లోవరాజు విఓఏ శ్రీదేవి, అక్షరాంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీల ఆసక్తి

**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతిలో రాబోయే ఐదేళ్లలో 6 వేల నుంచి 10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీలు ఆసక్తి కనబరిచాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి మలేషియా బృందం అక్కడి మంత్రి, ఎంపీతో కలిసి అమరావతిలో పర్యటిస్తుంది. పర్యటనలో భాగంగా మలేషియా ప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆ తర్వాత సచివాలయంలో వారితో భేటీ అయ్యారు. ఈ భేటీలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్‌కో మంత్రి పప్పారాయుడు, క్లాంగ్ ఎంపీ గనబతిరావ్, మలేషియా – ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు, పలు ప్రయివేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధికి భారత్‌తో కలిసి పనిచేస్తామని మలేషియా మంత్రి పప్పారాయుడు తెలిపారు. ముఖ్యంగా మలేషియాలో తెలుగు మూలాలు ఉన్న పారిశ్రామిక వేత్తలకు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణకు వివరించారు...ప్రధానంగా ఐదు కీలక సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు ముందుకొచ్చాయి. ఎడ్యుకేషన్, టూరిజం – హాస్పిటాలిటీ, ట్రేడ్ అండ్ కామర్స్,రియల్ ఎస్టేట్ (టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, అభివృద్ధి, మౌళిక వసతులు కల్పన),తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు చెందిన వివిధ ప్రాజెక్ట్‌ల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు. అమరావతిలో మెడికల్ యూనివర్శిటీ ఏర్పాటుకు మలేషియాలోని సైబర్ జయ యూనివర్శిటీ ముందుకొచ్చింది. అలాగే ఫైవ్ స్టార్ హెటల్స్ ఏర్పాటుకు బెర్జయ గ్రూప్ ముందుకొచ్చింది.


**ప్రపంచంలో టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతి : మంత్రి నారాయణ**

అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నారాయణ మలేషియా ప్రతినిధులకు వివరించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 51 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయి, పనులు కూడా ప్రారంభమయ్యాయని, నిర్ధేశిత గడువులతో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. కేపిటల్ సిటీలో 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు ఏడాదిన్నరలోగా, 1500 కిమీ మేర లే అవుట్ రోడ్లు రెండేళ్లలోగా, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతి నిధులకు చెందిన 4000 ఇళ్లను వచ్చే మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామన్నారు మంత్రి. అలాగే పాలనా భవనాలైన సచివాలయం టవర్లు, అసెంబ్లీతో పాటు హైకోర్టు భవనా లను రెండున్నరేళ్లలో పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకుని ముందుకెళుతున్నామన్నారు. గత మూడు నెలలుగా వర్షాల వల్ల పనులకు కొంత మేర ఆటంకం కలిగిందని....రాబోయే రోజుల్లో పనులు వేగవంతం అవుతాయని మంత్రి నారాయణ మలేషియా బృందానికి వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ పాల్గొన్నారు.

# ఫిరంగిపురంలో వైసిపి ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ స్కానర్ పోస్టర్ల ఆవిష్కరణ





**ఫిరంగిపురం, (రాజధాని వార్తలు):** మండల గ్రామమైన ఫిరంగిపురంలో ఈరోజు మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నియోజకవర్గ స్థాయి నాయకుల ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ స్కానర్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా బూత్ కమిటీల విభాగ అధ్యక్షులు ఉడుముల పిచ్చిరెడ్డి చేతుల మీదుగా క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరంభం మీరు ఇచ్చారు ముగింపు మేము పలుకుతామంటూ కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. పరిపాలనలో కార్యకర్తల దగ్గర నుండి ముఖ్య నాయకుల వరకు మీరు అధికారంలోకి వచ్చిన నాటి నుండి పరిపాలనను విస్వరించి కక్షపూరితమైన కుట్ర రాజకీయ పరిపాలన చేస్తున్నారు, మాకు బాధగా ఉన్నా తప్పదు అనుభవిస్తాం, కానీ మీకు మాత్రం ప్రస్తుతం అందరికీ ఆనందంగా ఉంటుంది, ఎల్లకాలం ఇదే జరుగుతుంది అని అనుకోవడం మీ వెర్రి ఆలోచన అని గుర్తు చేశారు. మాకు టైం వస్తుంది న్యాయ నిర్దేశితంగా తీర్పు పలుకుతాం అని కార్యకర్తలకు, నాయకులకు ధైర్యాన్ని నింపారు. మీరు చేసే అక్రమ అరెస్టులు అశాశ్వతమైనవి వాటికి మేం భయపడం. శాశ్వతమైన పరిష్కార మేం చూపిస్తామని కూటమికి గుర్తు చేశారు. ఇకనైనా మీ అరాచకాల పరిపాలన మాని సక్రమమైన పరిపాలన ప్రజలకు అందించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఫిరంగిపురం మండల వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు.

# మాజీ లోక్సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి సేవలు మరువలేనివి

**జగ్గంపేట, (రాజధాని వార్తలు):** సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన లోక్‌సభ స్పీకర్‌గా ఎదిగిన బాలయోగి జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన కోనసీమ ముద్దుబిడ్డగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని కీర్తించారు. బుధవారం స్వర్గీయ జీఎంసీ బాలయోగి 74వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ నగర్లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు ముఖ్యంగా కోనసీమకు ఆయన ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలు అజరామరంగా నిలుస్తాయని కొనియాడారు. దళిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహెూన్నత వ్యక్తి బాలయోగి అని కొనియాడారు. రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితమవుదామని ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేముల కొండ జోగారావు, పీల మహేష్, రాయి సాయి సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, నండ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను, నలమాటి ఆనంద్, పలివెల ఏసురాజు, సందక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ఛి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎస్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అమీన్ పీర్ దర్గా ఉరుసుకు ముఖ్య అతిథిగా మంత్రి ఫరూక్‌కు ఆహ్వానం

## - నవంబర్ 5 నుండి 9వ తేదీ వరకు కడప దర్గా ఉరుసు మహోత్సవం



**అమరావతి, (రాజధాని వార్తలు):** కడప అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) ఉరుసు మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను దర్గా ప్రతినిధులు ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో అమీన్ పీర్ దర్గా ప్రతినిధుల బృందం మంత్రి ఫరూక్‌ను కలిశారు. నవంబర్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉరుసు మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి ఫరూక్‌కు ప్రతినిధుల బృంద సభ్యులు వివరించారు. ఉరుసు మహోత్సవానికి వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని , అందుకు తగినట్లుగా ఉరుసు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అమీన్ పీర్ దర్గా మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు దర్గా ప్రతినిధుల బృంద సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ దర్గా ప్రతినిధుల బృందంతో మాట్లాడుతూ కడపలో జరిగే అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవానికి తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు.


# ఆర్ఎస్ఎస్ కార్యాలయం సందర్శించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు గురువారం బర్కత్‌పురాలోని ఆర్ఎస్ఎస్ ప్రాంతీయ కార్యాలయం 'కేశవ నిలయం'ను సందర్శించారు. కార్యాలయంలో ఉన్న సీనియర్ ప్రచారకులను కలుసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, "కేశవ నిలయాన్ని సందర్శించడం, జ్యేష్ఠ ప్రచారక్ భాన్ సింగ్ జీతో పాటు ఇతర ప్రచారకులు, సభ్యులతో ముచ్చటించడం ద్వారా పాత స్మృతులు నెమరు వేసుకున్నాను. వందేళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానంలో నేనూ భాగస్వామిని కావడం, ఆ విలువలతో ఎదిగి ప్రజా జీవితంలో సేవ చేసే అవకాశం పొందడం మరువలేనిది. దేశమే ప్రథమం అన్న ఆర్ఎస్ఎస్ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, సామాజిక సమరసత అఖిలభారత కన్వీనర్ శ్యాంప్రసాద్, ప్రచారక్ ప్రముక్ భాస్కర్ జీ, అప్పల ప్రసాద్, త్రివిక్రమ్ రావు, భాను సింగ్, టి.ఎస్.ఆర్. మూర్తి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. వెంకయ్యతో పాటు కామినేని శ్రీనివాసరావు కూడా కార్యాలయం సందర్శించారు.

# హోం మంత్రి అనిత సమీక్షా సమావేశం - డీజీపీ కార్యాలయంలో పోలీస్ విభాగం పరిస్థితులపై సమీక్ష

**అమరావతి, (రాజధాని వార్తలు):** డీజీపీ కార్యాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నత పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో జరిగిన పోలీస్ నియామకాలు, అప్పా గ్రేహౌండ్స్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమీక్ష అనంతరం, హోం మంత్రి టెక్ టవర్‌ను సందర్శించారు. అక్కడ శక్తి టీమ్ కాల్ సెంటర్‌ను పరిశీలించి, వారి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం శక్తి టీమ్ చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు.




# స్వచ్ఛంద రక్తదాతలకు పాదాభివందనం

## - లయన్ డాక్టర్.పైడి.సింధూర

**అరసవిల్లి, (రాజధాని వార్తలు):** స్వచ్ఛంద రక్త దాతలకు పాదాభివందనమని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు డాక్టర్ లయన్.పైడి.సింధూర అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా స్థానిక బలగ లయన్స్ బ్లడ్ బ్యాంకు ప్రాంగణంలో, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు డాక్టర్.పైడి.సింధూర మాట్లాడుతూ రక్తకొరత లేని జిల్లాగా శ్రీకాకుళం ఉండాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, రక్తనిధి కేంద్రాలకు, రక్తదాతలకు, యువతకు దిశానిర్దేశం చేస్తూ కృషిచేస్తున్నారని, వారి పిలుపు మేరకు లయన్స్ కూడా బాగసౌమ్యులమై రక్తదాన శిబిరాలను ప్రతీ నెలలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ లయన్ పొన్నాడ రవి కుమార్ మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణ దాతలని, యువత అపోహాలు వీడి, రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు. నెలలో రెండు లేక మూడు పర్యాయాలు రక్తదాన



శిబిరాలను, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ద్వారా చేస్తూ, అవగాహన కల్పిస్తున్నామన్నారు. లయన్ డాక్టర్ బగాది శ్రావ్య మాట్లాడుతూ ప్రతీ దాత, ప్రాణదాతని, ఆరోగ్యంగా ఉండే ప్రతీ పౌరుడు రక్తదానం చేయవచ్చుని, మంచి ఆలోచనతో, సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan